**ఎదురు చూసిన ఎందరెందరికో ఉత్తరాలందించిన తాత కూడా ఎదురు చూసిన ఆ ఉత్తరం ఏమిటి?**

# ఉత్తరం తాత

## చక్కిలం విజయలక్ష్మి

గోడ గడియారం పది గంటలు కొట్టింది. టిఫిన్ చేసి నవల ఒకటి పట్టుకుని మంచంమీద బద్ధకంగా పడుకున్న వసంత పుస్తకాన్ని గిరాటు పెట్టి, లేచి వీధి వరండాలోకి వచ్చింది.

పది గంటలకే ఎండ వయసు రాకముందే పరువం వచ్చిన పిల్లలా పెటపెట లాడిపోతోంది.

గచ్చు స్థంభాన్ని ఆనుకుని నిలబడి దక్షిణం వెపు వీధి చివరివరకూ దృష్టి సారించింది.

ఉత్తరం తాత పత్తా లేడు.

పది గంటలకే రాడని తెలుసు. అయినా పది కొట్టగానే వచ్చి నిలబడ్తుంది. ఎందుకంటే పది గంటలకు రాడుగాక రాడని గ్యారంటీ లేదుకాబట్టి. పది నుంచి ఏ క్షణంలోనైనా రావచ్చు కాబట్టి.



ఉత్తరం తాత వీధి మలుపులో కనిపించగానే తనలోని ఆతృత మరీ పెరిగిపోతుంది. ఉత్తరం వచ్చిందా? రాలేదా? తాత తమ యింటివరకు వచ్చేవరకూ ఆపుకోలేని ఆతృత.

ఈ వీధి చాలా పొడుగు బాబూ! ఉత్తరం తాత వీధి మలుపులో కనిపించి యింటివరకు వచ్చేసరికి ఎన్ని యుగాలవుతుందని! తాతకు సైకిలయినా వుంటే బావుణ్ణు. ఆ యుగాలలో కొన్నయినా తరిగి వుండేవి.

తనను చూడగానే ఉత్తరం తాత నవ్వుతాడు. ఆ నవ్వు చూసి తనకు ఉత్తరం వచ్చి వుంటుందని ఎంత సంతోషంగా అనిపిస్తుంది! అలా నవ్వుతూనే ఇంటింటికీ ఉత్తరాలు యిస్తూ తమ ఇంటిదాకా వస్తాడు.

"తాతా! నాకు ఉత్తరం వచ్చింది కదూ!" చిన్నపిల్ల తాయిలం చూసినంత సంబరంగా అడుగుతుంది తను.

"అబ్బే! నీకు ఈ రోజేమీ లేవే!" అంటాడు తాపీగా.

తనకెంత కోపం వస్తుందని!

"మరి నన్నుచూసి నవ్వడమెందుకు!" కొట్టినట్లుగా అంటుంది.

"నిన్ను చూస్తే నవ్వకుండా యెవరుంటారు చిన్నమ్మా!" అంటాడు అలాగే నవ్వుతూ.

"ఇదిగో తాతా! ఇదే చెప్తున్నా. ఇంకోసారలా అనవసరంగా నవ్వకు. నాకు వుత్తరం వస్తేనే నవ్వు. తెలి

స్థాపితము : 1949 ఫోను నెం. 20737

# ది గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి.,

3వ లైను, బ్రాడీపేట, గుంటూరు-2.

## అత్యధిక వడ్డీని పొందండి

# 19.65%

జాతీయ, వాణిజ్య బ్యాంకులకన్న
1% అధిక వడ్డీ యివ్వబడును.
అన్ని రకముల డిపాజిట్లు భీమా చేయబడినవి.

మా రిఇన్వెస్టుమెంటు స్కీములో మీ డిపాజిట్లు
78 నెలలకు రెట్టింపు
120 నెలలకు మూడు రెట్లు

| డిపాజిట్ల మొత్తము | కాలము | గడువు తీరిన పిదప చెల్లించు మొత్తము |
|---|---|---|
| 1000 | 12 | 1088 |
| " | 24 | 1206 |
| " | 36 | 1385 |
| " | 60 | 1720 |
| " | 78 | 2028 |
| " | 84 | 2141 |
| " | 120 | 2965 |

R.V.R.L.V. ప్రసాదశర్మ, B.Com. కొమ్మినేని శీతయ్య,
కార్యదర్శి. ప్రెసిడెంట్.

VTS/GCA/81


సిందా?" తర్జని చూపిస్తూ బెదిరిస్తుంది తను.

"అలాగే చిన్నమ్మా అలాగే" అంటూ వెళ్ళిపోతాడు ఉత్తరం తాత.

ఉత్తరం తాత భలే కొంటెవాడు. ఎన్నోసార్లు తనకు ఉత్తరం వచ్చినా నవ్వకుండా బిగుసుకుని అల్లంతదూరం నుంచే తనను గంభీరంగా చూస్తూవస్తాడు. తాత ముఖంచూసి తనకు ఉత్తరం రాలేదని నిరాశ చేసుకుని తను ఇంట్లోకి పోబోతుంది.

"అదేంటి చిన్నమ్మా అలా వెళ్ళిపోతావ్! ఉత్తరం అక్కర్లేదా ఏమిటి!" చిలిపిగా నవ్వుతూ పిలుస్తాడు తాత.

అలా నాటకమాడినందుకు ఉతరం తాత మీద కోపం రాదు. రాలేదని నిరాశ చేసుకుని వెళ్ళిపోతుండగా ఎండిన గుండె మీద పన్నీటి చిలకరింపులా వుంటుంది తాత ఉత్తరాన్ని అందివ్వటం.

ఒక్కోసారి ఉత్తరం రాకపోయినా కిలో బరువున్న ఉత్తరం వచ్చినంత సంబరంగా నవ్వుతూ దర్శనమిస్తాడు.

"ఏదీ?" అంటూ చేయి చాపుతుంది తను.

"ఎవరన్నారు నీకు ఉత్తరం వచ్చిందని!" అంటూ తెల్లమొహం వేస్తాడు.

రోషంతో ముఖం ఎర్రబడగా "అసలు రేపట్నించీ నేను వీధిలోకే రాను" అంటుంది.

"మరి! పోస్టాఫీసుకే వస్తావా ఏమిటి! నీకెందుకమ్మా అంత శ్రమ? నేనున్నానుగా" అంటాడు ఎంతో అమాయకంగా.

చేతకాని నిస్సహాయతతో కాళ్ళు నేలకేసి దబదబ బాదుతూ యింట్లోకి వెళ్ళిపోతుంది.

మొత్తంమీద తాత హావభావాలను బట్టి తనకు ఉత్తరాలు వచ్చాయో, లేవో తెలుసుకోవటం కష్టమే.

ఒకోసారి తను కుతూహలాన్ని ఆపుకోలేక తాత దూరంగా వుండగానే కేక పెడ్తుంది. "తాతా, నాకు ఉత్తరం వచ్చిందా?"

ఉత్తరాల కట్టను అటూ, ఇటూ కెలికి "వచ్చినట్టులేదు చిన్నమ్మా" అంటూ తాత కూడా కేక పెడ్తాడు.

నిరాశతో నిస్పృహ ఆవహించగా తను అలాగే నిలబడిపోతుంది.

తాత దగ్గరకు వచ్చి "అరె! నీకు ఉత్తరం వుందే! కళ్ళజోడు పాతబడిపోయింది. మార్చించాలి" అంటూ ఉత్తరం తీసి ఇస్తాడు.

చాలాసార్లు దూరాన్నించే ఉత్తరం ఎత్తి పట్టుకుని వూపుతూ "చిన్నమ్మాయ్ నీకు ఉత్తరం వచ్చిందోచ్" అంటాడు.

తను-తాత యింకా దగ్గరకు రాకముందే ముందుకు గెంతి అందుకుంటుంది. తీరా చూస్తే అది మరెవరి ఉత్తరమో! తను నిరాశగా యిచ్చేస్తుంది.

"అయ్యో! నీది కాదూ! ఇన్షియల్ నీకు మల్లేనే వుంటేనూ...." అని గొణుగుతూ వెళ్ళిపోతాడు.

ఒకసారి తన కిచ్చిన వేరే వాళ్ళ ఉత్తరాన్ని తాతకు తిరిగి యివ్వకుండా కావాలని అలాగే అట్టిపెట్టుకుంది తను. తాత కొంచెం దూరం వెళ్ళి, తల గోక్కుంటూ వెనక్కు వచ్చాడు. నసుగుతూ "ఇవ్వమరి చిన్నమ్మా. వసుంధరమ్మగారి ఉత్తరం అది" అన్నాడు.

"అంటే అన్నీ తెలిసే నాటకం ఆడుతున్నా వన్నమాట" తను వుడుక్కుంటూ అంది.

ముసిముసిగా నవ్వుతూ "చూడు చిన్నమ్మా. ఉత్తరం వచ్చిందనిగానీ, రాలేదనిగానీ వెంటనే తెలిసిపోతే ఏం బావుంటుంది చెప్పు? ఆ విషయం నాకంటే నీకే బాగా తెలిసి వుండాలే" అంటూ తన చేతిలోని ఉత్తరం లాక్కుని వెళ్ళిపోయాడు.

నిజమే. ఉత్తరం రాలేదని నిరాశతో కృంగిపోయినప్పుడు ఉత్తరం వచ్చిందని తెలియటం మనసుకు రెక్కలు వచ్చి ఆనందపు ఆకాశంలో ఎగిరిపోతున్నట్లుగా వుంటుంది! ఉత్తరం వచ్చిందనే ఆనందపు పొంగులో రాలేదనే నీళ్ళు పడటం గుండెను పిండివేసే మధురమైన బాధ!

"ఉత్తరం తాత కోసమేనా?" ఎవరో పలకరించగా వులిక్కి పడింది వసంత.

రాము సుబ్బమ్మ అత్తయ్య.

'ఔను' అనకపోయినా ఔననీ అత్తయ్యకు తెలుసు.

కొంచెం బిడియంగా చూసింది వసంత.

మరోసారయితే గేలిచేసి గలగల నవ్వేదే. కానీ "నీకు తెలీదటే! ఉత్తరం తాతకు గుండెపోటు వచ్చిందట. మా పక్కింటి లింగడు చెప్పాడు చూద్దామని పోతున్నా" అంది.

"ఆ!!!"

"అదేమిటే! అలా అయిపోయావ్!" ఆదుర్దాగా దగ్గరకు వచ్చిందావిడ.

తేరుకుని కంగారుగా అంది వసంత "ఏమీలేదు. నేనూ వస్తాను. పద."

* * *

ఉత్తరం తాతను చూసి వచ్చాక వసంత గుండె కొలిమిలో కాల్చి సమ్మెటతో కొడుతున్నట్లుగా నలిబిలి అయిపో సాగింది.

ఎంత మంచివాడు ఉత్తరంతాత! ఎన్నేళ్ళుగా యెంతమందితో ఆత్మీయతను పెంచాడు! ఎంతమందికి ఆనందాన్ని పంచాడు! దాదాపు ప్రతి యింటివారూ, ప్రతిరోజూ ఉత్తరం తాత రాక కోసం ఎంతో ఆత్రంగా ఎదురు చూసినవారే.... తనమట్టుకు తనకు ఎన్నో ఏళ్ళుగా ఉత్తరాల రూపంలో ఎంత వైవిధ్యమైన వార్తల్ని, ఎంత మోయలేని ఆనందాన్ని మోసుకు తెచ్చాడు!

బావ స్నేహం, మమకారం, ప్రేమ, ఆత్మీయత, అలక, అనురాగం, విరహం అన్నీ ఉత్తరాలలో చొప్పించి పంపితే ఉత్తరం తాత వాటిని పదిలంగా మోసుకు వచ్చి తన చేతుల్లో పెట్టేవాడు.

ఈ ప్రపంచంలో అందరికంటే ఆత్మీయుడుగా అనిపించేవాడు ఉత్తరం తాత.

తాత వంగిపోయిన నడుము, పండిపోయిన తల, పెరిగిన గడ్డం, దారం కట్టిన కళ్ళజోడు, అతుకులు పడిన కాకీ యూని






కోట్లాది ప్రజలకు ప్రీతిపాత్రమైన
అత్యంత విలువైన పుస్తకములు


1. టైలరింగ్ & కటింగ్ గైడ్ రు. 15/-
2. కోకశాస్త్ర (112 ఫొటోలు) " 15/-
3. 68 పడకగది ఫొటోలు " 15/-
4. ఫొటోగ్రఫీ " 15/-
5. కామసూత్ర " 15/-
6. ప్రైవేట్ ఫొటో ఆల్బమ్ " 30/-
7. డ్రాయింగ్ & పెయింటింగ్ " 15/-
8. దాంపత్య జీవితం " 15/-
9. రేడియో & ట్రాన్సిస్టర్ గైడ్ " 30/-

పోస్టేజి అదనం

STAR BOOK DEPOT (AJW)
Chhapeti. Aligarh.

లైసెన్సు అవసరం లేదు

ఆధునిక పద్ధతులతో పటిష్ఠమైన ఇనుముతో తయారుచేయబడిన ఎక్స్‌పోర్టు క్వాలిటీ 6 షాట్ ఆటో మేటిక్ పిస్టల్. పిడుగులాంటి శబ్దముతో భయంకరమైన మంటనిచ్చును. క్రూరమృగములు, దొంగలు మరియు ప్రమాదములనుండి రక్షించును. మీరు 6 షాట్లు ఒక దాని వెంట ఒకటి వరుసగా కాల్చవచ్చును.




ధర రూ. 66-50 మాత్రమే. లెదర్ కేసు మరియు 100 బుల్లెట్లు ఉచితం. అదనపు బుల్లెట్లు 100కి రూ. 5/-. పోస్టేజి రూ. 8-50

VIJAY AGENCY (A-8)
CHHAPATI, ALIGARH

ఫారం యివేవీ కనిపించేవి కావు. తాత ఎంతో గ్లామరస్‌గా, ఎట్రాక్టివ్‌గా అనిపించేవాడు. ఈ ప్రపంచంలో యెవరికైనా కాలక్రమేణా గ్లామర్ తగ్గిపోతుందేమోగానీ పోస్ట్‌మాన్ గ్లామర్ మాత్రం తగ్గదు. తాతలో "పోస్ట్‌మాన్"కు వుండే గ్లామర్ మాత్రమేకాక యితరులు తాతను తమ సొంతం అనుకునేంత ఆకర్షణ, ఆత్మీయత వుండటం ఆయనను మరింతదగ్గరచేసింది. తాత డ్యూటీకోసం ఉత్తరాలు తెచ్చి యిస్తున్నట్లుగా కాక కేవలం మన కోసమే ఉత్తరాలు తెస్తున్నట్లుగా, మనకు ఆనందాన్ని పంచి యివ్వడానికే తాను కంకణం కట్టుకున్నట్లుగా వుండేవాడు. ఎవరికైనా ఉత్తరాలు రాకపోతే తానే ఎంతగానో నొచ్చుకునేవాడు. వస్తే ఎంతో మురిసిపోతూ అందించేవాడు. చదువు రాని వాళ్ళకు ఉత్తరాలు చదివిపెట్టడం, ఉత్తరాలు వ్రాసిపెట్టడం కూడా చేసేవాడు. ప్రతి ఇంటివారు ఉదయం లేవగానే ఎన్ని చికాకులున్నా, ఎన్ని కష్టాలు, కన్నీళ్ళు వున్నా పది గంటల తర్వాత తాత రూపంలో ఎదురవబోయే ఒక అద్భుతం కోసం, అందుకోబోయే ఒక ఆనందం కోసం ఎంతో ఆరాటంగా, ఆత్రుతగా ఎదురు చూసేవారు.

పది గంటల తర్వాత పెరుగుతూన్న ఎండలో చల్లని సమీరంలా వచ్చేవాడు తాత. అలాంటి తాతలేని ఈరోజు, తాతరాని ఈరోజు దుర్భరంగావుంది ఎవరికీ ఉత్తరాల మీద ధ్యాసలేదు. ఉత్తరం తాతమీదతప్ప. తాత పంచి యివ్వవలసిన ఆనందం తాతతోనే వుండిపోవడంవల్ల వూరు వూరే ఆవేదనతో అలమటించి పోయింది.

* * *

రెండు రోజుల తర్వాత, ఆషాఢమాసం పూర్తి అయినందువల్ల బావ, అత్తయ్య శ్రావణపట్టీ యిచ్చి వసంతను తీసుకు వెళ్ళడానికి వచ్చారు. మరోసారి, మరోసారీ అయితే బావ రాక, బావ వెంట వెళ్ళడం యెంతైనా సంతోషాన్నిచ్చేవి వసంతకు. కానీ ఉత్తరం తాత చావు బ్రతుకుల్లో వుండగా వూరొదిలి పోవడానికి తన మనసొప్పటం లేదు. కానీ అమ్మ-"నీవు వుండి మాత్రం బాగుచేయగలవా? బాగయ్యే రాత వుంటే నీవు లేకపోయినా బాగవుతుంది. ఇదివరకంటే మా పిల్లవు. ఇప్పుడు వాళ్ళ మాట కాదంటే బావ, అత్తయ్య మనసు నొచ్చుకుంటారు. వెళ్ళు" అంటూ నచ్చ చెప్పింది.

బయలుదేరక తప్పలేదు.

* * *

పది రోజుల తర్వాత వసంతకు తల్లి నుండి ఉత్తరం వచ్చింది. మామూలు క్షేమ సమాచారాలు వ్రాశాక 'నీ ఉత్తరం తాత పరిస్థితి చాలా దయనీయంగా వుందే వసూ. ప్రాణం వున్నట్టూలేదు. పోయినట్టూకాదు. దేనికోసమో, ఎవరికోసమో యెదురు చూస్తున్నట్టూ, ఆ ఏదో ఆయన కంట పడ్డేతప్ప ప్రాణం పోనట్టూ కళ్ళలో ప్రాణాలు పెట్టుకుని వున్నాడు. చూసేవాళ్ళకు మాత్రం ఆయన ప్రాణం ఎంత త్వరగా పోతే అంత బాగు అన్నట్లుంది. ఎందుకంటే ఆయన పడే మరణ యాతన అంత భయంకరంగావుంది. కానీ ఆయన యెదురుచూపు దేనికోసమో, ఎవరి కోసమో ....ఆయన కోరిక తీరే దెప్పుడో, ఆయనకీ నరకయాతన తప్పే దెప్పుడో...ప్చ్!'

తల్లి ఉత్తరంలోని 'దేనికోసమో, ఎవరి కోసమో ఎదురు చూస్తున్నట్టూ, అదేమిటో ఆయన కంటబడ్తే తప్ప ప్రాణం పోనట్టూ....' అన్న వాక్యాలు వసంతను ఆలోచనలో పడవేశాయి.

తాను చేయవలసిన పని చేసి వెంటనే బయలుదేరి వాళ్ళ వూరు వచ్చేసింది వసంత.

* * *

ఉత్తరం తాతను చూసిన వసంతకు తల్లి రాసింది నిజమేననిపించింది. తాత మరణవేదన చూసేవారి హృదయాలను పిండిచేస్తోంది. తాత గుండె గూటిలోని ప్రాణపక్షి గూటివాకిట రెక్కలు టపటప కొట్టుకుంటోంది తప్ప బయటకు ఎగిరి పోవటంలేదు!

ఉదయం పది గంటలు దాటింది. పోస్ట్‌మాన్‌గా టెంపరరీగా అపాయింట్ చేయబడిన స్కూలు మేస్టారు ఉత్తరం తాత పేరిట ఓ ఉత్తరం తీసుకువచ్చాడు. అక్కడ తాతను పరామర్శించడానికి వచ్చిన అందరూ తెల్లబోయారు. తాత పేరిట ఉత్తరం రావటం ఏమిటి! ఉత్తరం వ్రాయటానికి యెవరున్నారని!? ఉన్న ఒక్క కొడుకూ చాలా ఏళ్ళనాడు పారిపోయి మిలిటరీలో చేరిపోయి, యుద్ధంలో పోయాడుకూడా.

వసంత ఉత్తరం అందుకుంది. అందుకుంటూంటే ఆ అమ్మాయి చేతులు చిగురుటాకుల్లా వణికిపోయాయి.

ఉత్తరం తాత చెవిదగ్గర వంగి "తాతా, నీకు ఉత్తరం వచ్చింది" అంది.

నలిపివేయబడిన చిన్న కీటకం అతి కష్టం మీద తెప్పరిల్లి కదిలే ప్రయత్నం ప్రారంభించినట్లుగా తాత అత్యంత

శ్రమతో కదిలి కళ్ళు తెరిచాడు.

ఉత్తరాన్ని తాతకు కనిపించేలా పట్టుకుని "నీకు ఉత్తరం వచ్చింది తాతా" అంది వసంత మళ్ళీ.

ఆ మాటలు అర్థమైన ఆ వృద్ధుని గాజు కళ్ళు. ఎండిపోయిన బావిలో నీరు వూరినట్లుగా జీవరసం నింపుకున్నాయి. అంతులేని ఆనందం ఆ కళ్ళకు మెరుగు పెట్టింది.

అప్పుడే మొలిచిన. చుక్కల్లా మెరుస్తూన్న కళ్ళతో 'చదువు' అన్నట్లుగా చూశాడు.

వసంత కొంచెం బెరుకుగా. గాద్గదిక స్వరంతో మెల్లగా ఇలా చదివింది:

ప్రియమైన నాన్నకు,

నీ కుమారుడు శ్రీరాం నమస్కరించి వ్రాయునది- నేను మీరందరూ వూహిస్తున్నట్లుగా యుద్ధంలో మరణించలేదు. ప్రాణాలతో క్షేమంగా వున్నాను. ఇన్నాళ్ళూ నీకు ఉత్తరం రాయని కారణం ....

అంతే ఆ తర్వాత ఉత్తరం తాత ఉత్తరాన్ని వినిపించుకోలేదు.

వాతావరణం గోలగా. దుఃఖపూరితంగా తయారయింది.

'తాను ఉత్తరం తాత ప్రాణాలు చేతులారా తీసిందా?' దుఃఖం తన్నుకు వచ్చింది వసంతకు.

ఆనందమంతా తన సొంతమే అయినట్లూ, జీవితమంతా దేనికోసం ఎదురు చూశాడో, జీవితాన్ని దేనికోసం జీవింపచేశాడోఆ అపురూపమైన దేదోఅందుకున్న అపూర్వానందంతో తాత కళ్ళు మెరుస్తున్నాయి! వాడివత్తలయిన పెదిమలమీద మొలకెత్తిన చిరునవ్వు పెదిములు మట్టిలో కలిసిపోయినా నేను నిలిచే వుంటాను అన్నంత స్థిరంగా, సజీవంగా వుంది.

పశ్చాత్తాప పడబోయిన వసంత అరక్షణంలో తేరుకుంది.

తాను తాత ప్రాణాలు తీసింది- నిజమే. కానీ తాత ఆనందాన్ని బ్రతికించింది. ❁




వెలువడినవి
ఆర్. సంధ్యాదేవి కొత్త నవలలు!








మువ్వల మురళి * 14.00
ప్రేమ మకుటం * 15.00
హరి చందనం * 12.50

డీలక్సు పబ్లికేషన్సు
ఏలూరు రోడ్. విజయవాడ-2

ఒకే ఒక



స్టాపేక్
తలనొప్పిని
త్వరగా శమనము చేయును
• జలుబు మఱియు ఫ్లూ
• ఒంటి నొప్పి
• పంటి నొప్పి
మొదలగు వాటికీ ఉపయుక్తం




PP-8004A